# నేడు రాజంపేటకు జగన్ రాక

### పాత బస్టాండ్ లో బహిరంగ సభ - భారీగా హాజరుకానున్న వైకాపా శ్రేణులు



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి గురువారం నాడు రాజంపేటలో జరిగే బహిరంగ సభకు హాజరుకానున్నారని వైకాపా వర్గాలు తెలియజేసాయి. గురువారం మూడు గంటలకు సమయంలో పాత బస్టాండ్ నందు జరిగే సభలో ఆయన పాల్గొంటారని, ఈ సభకు పెద్ద ఎత్తున వైకాపా శ్రేణులు హాజరు కావాలని వైకాపా వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటికే భారీగా జన సమీకరణ కోసం నాయకులు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం. ఇటీవల రాజంపేటకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ రావడం, టిడిపి అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించడం, ఇప్పుడు వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి రాజంపేటలో పర్యటిస్తుండడంతో రాజంపేటలో ఈసారి జరుగుతున్న ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకంగా మారాయి. మరి చూడాలి అగ్ర నేతల పర్యటనలతో ఎవరికి మేలు జరుగుతుందో. మొత్తానికి వైఎస్ జగన్ పర్యటనను విజయవంతం చేసేందుకు వైకాపా శ్రేణులు పూర్తిస్థాయిలో సంసిద్ధమయ్యారు.

17
సూర్య
ప్రతి దినపత్రిక
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
09 గురువారం, మే 2024 పేజీలు: 08

## కడప స్టీల్ ప్లాంట్
# వైఎస్ఆర్ కళ

### స్టీల్ ప్లాంట్ కోసం ఢిల్లీలో ఒక్క నాడైనా అవినాష్ ఉద్యమం చేశాడా
### స్టీల్ ప్లాంట్ ను శంకుస్థాపన ప్రాజెక్టుగా మార్చిన జగన్
### పిసిసి చీఫ్ షర్మిలా రెడ్డి



వేంపల్లె,మేజర్‌న్యూస్: సిఎం జగన్ మోహన్ రెడ్డి నా అన్న కాబట్టి ఎన్నికల్లో ఇచ్చే డబ్బులు అన్ని అంతా చెల్లి కోసమే కాబట్టి జగనన్న నా గెలుపు కోసమే డబ్బులు ఇస్తున్నాడని అందరూ నాకు ఓటు వేసి ఎంపిగా గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ పిసిసి చీఫ్, కడప ఎంపి అభ్యర్థి షర్మిలా రెడ్డి అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వేంపల్లెలోని వైఎస్ఆర్ సర్కిల్ లో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కడప ఎంపి అభ్యర్థి వైఎస్ షర్మిలా రెడ్డి మాట్లాడుతూ రాయలసీమలో అన్నలు చెల్లెల్ని ఎలా చూసుకుంటారో తెలుసు కదా అన్నారు. ఆడబిడ్డ ఇంటికి వచ్చి నోరు తెరిచి అడిగితే ఏ అన్న అయినా కాదంటాడా అన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి ఏనాడైనా జిల్లా ప్రజల కోసం పని చేశారని ఆమె ప్రశ్నించారు. కడప స్టీల్ ప్రాజెక్ట్ వైఎస్ఆర్ కళ అన్నారు. కడప స్టీల్ ప్లాంట్ వచ్చి ఉంటే జిల్లా ప్రజలకు

## రాజంపేట బిజెపి అభ్యర్థి
# కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించండి
## ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ



పీలేరు, మేజర్‌న్యూస్ : రాజంపేట రాజంపేట బిజెపి అభ్యర్థి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించి ఢిల్లీకి పంపించాలని అలాగే ఎన్డీఏ అసెంబ్లీ అభ్యర్థులను కడప చిత్తూరు తిరుపతి ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓటర్లకు పిలుపునిచ్చారు. ఆయన బుధవారం పీలేరు నియోజకవర్గం మండల కేంద్రమైన కలికిరి సైనిక్ స్కూల్ మైదానంలో బహిరంగ సమావేశంలో ప్రసంగించారు. దేశం కానీ రాష్ట్రం కానీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే సుస్థిరమైన ప్రభుత్వం ఉండాలని కడప బెంగళూరు రైల్వే లైన్ కడప విమానాశ్రయం అభివృద్ధి చేస్తామని రాష్ట్రానికి బుల్లెట్ ట్రైన్ వచ్చేలా చేస్తామని ఆయన తెలిపారు. రాయలసీమ అభివృద్ధి చెందాలంటే ఎండి అభ్యర్థులను గెలిపించాలని వచ్చే ఐదు సంవత్సరాలలో రైతులను ఆర్థికంగా ఎదిగేలా చేస్తామని నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి హామీ కల్పిస్తామని ఆ ప్రాంతాల అభివృద్ధికి మరింత నిధులు మంజూరు చేయిస్తామని నరేంద్ర మోదీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఒక విచ్ఛినకర పార్టీ అని బిజెపి ప్రభుత్వం దేశాన్ని సమగ్రంగా సంక్షేమంగా ఉండేలా చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రం దేశాన్ని మూడు ముక్కలు చేయాలని చూస్తూ ఉన్నదని ఆ పార్టీ ప్రభుత్వ పాలనలో అరాచకాలు ఎక్కువయ్యాయని. ఆ పార్టీకు మైండ్ సెట్ సరిగా లేదని రాహుల్ గాంధీ పేరు ప్రస్తావించకుండా పరోక్షంగా విమర్శించారు ఆర్టికల్ 374 సి ఎ ఎ లను తప్పుదావ పట్టిస్తున్నదని చివరకు అమెరికాలో కూడా మన దేశానికి చెడ్డ పేరు వచ్చేలా ప్రసంగించిందని నరేంద్ర మోదీ తీవ్రంగా విమర్శించారు ఆయన నాలుగు పది నిమిషాలకు వేదిక పైకి వచ్చారు. అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోదీ 10 సంవత్సరాల మునుపు




### ఒక్కో ఓటు విలువ రెండు వేలు - పంపకాలు మొదలు పెట్టిన పార్టీలు
### అసలైన పండగ మొదలైంది అంటున్న ప్రజలు - నోట్ల కోసం ఎదురు చూస్తున్న ఓటర్లు

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: అసలైన ఓట్ల పండగ మొదలైంది. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ ఓటుకు నోటు అనే పథకాన్ని ప్రధాన పార్టీలు పక్కాగా అమలు చేస్తూ ఓటర్ల కొనుగోలుకు తెరతీసాయి. గత రెండు రోజుల నుండి అనేక నియోజకవర్గం ఓటర్లకు నోట్ల పంపిణీ జోరుగా కొనసాగుతున్నాయి. ప్రధాన పార్టీల అభ్యర్థులకు సంబంధించి వ్యక్తులు స్థానిక నాయకులతో కలిసి ఓటుకు నోటు ఇస్తూ తమ పార్టీకే ఓటేయాలని జోరుగా ప్రచారం చేస్తున్నారు. డోర్ టు డోర్ ఓటుకు నోటు అందిస్తున్నారు. ఇప్పటికే అన్నమయ్య జిల్లాలోని అనేక నియోజకవర్గాలలో ఒక ప్రధాన పార్టీ ఈ తంతును దాదాపు పూర్తి చేసింది అని చెప్పాలి. ఓటుకు రెండు వేలు చొప్పున ఓటర్లకు పంచిపెడుతూ తమ పార్టీకి ఓటేయాలని బహిరంగంగానే ఓట్లు కొనుగోలు చేస్తున్నారు. ప్రధాన పార్టీలు ఈ విధంగా ఓట్లు కొనుగోలు చేస్తూ ముందుకు వెళ్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ముఖ్యంగా రాజంపేట రైల్వే కోడూరు నియోజకవర్గాలలో బహిరంగంగానే ఇండ్ల వద్దకు ఓటర్లను పిలిపించుకొని నోట్లు పంచుతున్న ఎవ్వరు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. ఎందుకంటే రాజ్యాంగం కల్పించిన హక్కును స్వయంగా ఓటర్లే అమ్ముకుంటుండడంతో ఇక ఎవరూ ఏమి చేసే పరిస్థితి కనిపించడం లేదు. ఎవరు ఎక్కువ ఇస్తారా అని ఓటర్లు కూడా ఎదురు చూస్తుండడంతో పార్టీల పని మరింత సులువు అయింది. బహిరంగంగానే నోట్లో పంపిణీ జరుగుతుంది. అయినా పట్టించుకునే నాధుడు లేడు. మొత్తానికి సంక్షేమ పథకాలు, 6 గ్యారంటీలు ప్రధాన పార్టీలను గెలిపిస్తాయని నమ్మకం లేకపోవడంతో జోరుగా ఓట్లను కొనుగోలు చేస్తూ ఇలాగైనా గెలవాలని పార్టీ ఆలోచిస్తూ ఉండడం దురదృష్టకరం.

#### అధికార యంత్రం ఎక్కడ?

జోరుగా ఓటుకు నోటు కొనసాగుతుంటే అరికట్టాల్సిన అధికారులు ఎక్కడ ఉన్నారో అర్థం కావడం లేదని పలువురు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. ఓటుకు 2 వేలు చొప్పున జిల్లా అంతట పంపకాలు జరుగుతున్న అధికారులకు తెలియకపోవడం విడ్డూరంగా ఉందని, ప్రధాన పార్టీల నాయకులు గుట్టు చప్పుడు కాకుండా తమ పని తాము కానిస్తూ, మొత్తానికి రాజ్యాంగం కల్పించిన హక్కును పచ్చ నోటుతో కొనుగోలు చేస్తూ గెలుపు దిమాలో

4లో

## పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు



కడప, మేజర్‌న్యూస్: జిల్లాలో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. బుధవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా.. ఎన్నికల సన్నద్ధత, ప్రవర్తనా నియమావళిపై జిల్లా ఎలెక్షన్ కంట్రోల్ రూమ్ ప్రత్యేక పర్యవేక్షకులు, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, డిఆర్వో గంగాధర్ గౌడ్‌తో కలిసి.. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఇప్పటికే నామినేషన్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్, ఎన్నికల అధికారులకు, సిబ్బందికి రెండవ దశ శిక్షణా కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. వచ్చే శుక్రవారం సాయంత్రం 5.00 లకు నిర్వహించే పొలిటికల్ ప్రతినిధుల సమావేశానికి జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ హాజరవుతున్నారని.. ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేయవచ్చన్నారు. అలాగే శనివారం సాయంత్రం 4.00 గంటలకు పొలిటికల్ ప్రతినిధుల సమావేశం నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని మొత్తం 2035 పోలింగ్ స్టేషన్ల వద్ద పోలీసులతో

4లో

# సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు మరిన్ని ప్రయోజనాలు

## టీడీపీ నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ప్రయోజనాలు మెండని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన తన స్వగ్రామమైన కామనూరు, నక్కలదిన్నె గ్రామాలలో ప్రొద్దుటూరు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన టిడిపి మేనిఫెస్టోలో వున్న సూపర్ సిక్స్ పథకాలు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి దోహదపడతాయని వివరించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి, రాష్ట్రంలో టిడిపి పాలన వస్తేనే రాష్ట్రంలో గత 5 సంవత్సరాలుగా కుంటుపడిన అభివృద్ధి కొనసాగుతుందని వివరించారు. వచ్చే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ టిడిపి పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, కామనూరు నందు సర్పంచ్ షేక్ షమీమ్ మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి వైస్ సర్పంచ్ నంద్యాల ముకుంద్ శివనాగిరెడ్డి వరప్రసాద్ మాజీ ఎంపిటిసి సూరి పుష్పరాజు అశ్విత్రెడ్డి, నక్కలదిన్నె నందు రమణారెడ్డి దానియేలు సుబ్బిరెడ్డి అశ్విత్రెడ్డి యాకుబ్ పురుషోత్త భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జీవితం హాయిగా ఉండాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి



మదనపల్లె,మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రజల జీవితాలు హాయిగా ఉండాలంటే మే 13 న జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని, మదనపల్లి నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్, రాజంపేట పార్లమెంటు సభ్యుడు పి.వి మిథున్ రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని యువనేత బి.శశాంక్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని చంద్రాకాలనీలో ఎమ్మెల్యే,ఎంపీ అభ్య ర్థుల గెలుపు కోసం వైసీపీ శ్రేణులతో కలిసి ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఈవీఎంలు పనిచేయు విధానం ఆ యంత్రంలో మన ఓటును ఎలా వేయాలి,ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లను ఎలా వేయాలో ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు.రాబోయే ప్రభుత్వం పేదల ప్రభుత్వమని జగనన్నను ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని ఈ సందర్భంగా శశాంక్ రెడ్డి పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రజలకు సుభిక్షమైన పాలన అందించిన జగన్మోహన్ రెడ్డిని,రాజపేట పార్లమెంటును అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన ఎంపీ మిథున్ రెడ్డిని,విశ్రాంత ఇంజనీర్ మదనపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయగల సమర్థత కలిగిన ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మదులను తమ ఓటుతో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు అనిల్ కుమార్ రెడ్డి వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫుల్ జోష్‌లో కూటమి నాయకులు



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలంలోని కుంభగిరి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్ వెంకటాపురం కాలనీలలో రాజ శేఖర్ రెడ్డి, నారాయణ రెడ్డి, రఘు రాం రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఇంటింటికి తిరిగి మేనిఫెస్టో కరపత్రాలను పంచుతూ త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో బద్వేల్ నియో జకవర్గ ఉమ్మడి అభ్యర్థి బొజ్జ రోషన్నకు కమలం గుర్తుపై , కడప పార్లమెంట్ టిడిపి ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ప్రతి ఒక్కరూ ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు అవగాహన కల్పించారు అట్లూరు పంచాయతీలో ఎంపీపీ ఇన్చార్జి పోతిరెడ్డి రెడ్డయ్య, జైక్రిష్ణారెడ్డి, బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఋషి కేశవ, పొత్తపి నరసింహ,ఈశ్వర్ రెడ్డి టైలర్ అయ్యవారయ్య ఇంటింటికి తిరుగుతూ ఉమ్మడి అభ్యర్థికి మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌కు 10 సంవత్సరాల ప్రత్యేక హెూదా



పీలేరు మేజర్ న్యూస్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా సాధ్యమని కాంగ్రెస్ పార్టీ పీలేరు నియోజకవర్గ అభ్యర్థి బాలిరెడ్డి సోమశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం పీలేరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హెూదా కొరకు పోరాడు తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రాష్ట్రంలోని వైఎస్ఆర్సీపీ మరియు టీడీపీ పార్టీలు బీజేపీ తో దోస్తీ కోసం పోటీపడుతూ రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారని ధ్వజమెత్తారు. అప్పటి టిడిపి ప్రభుత్వంలో ఉన్న చంద్రబాబు నాయుడు ప్రత్యేక హెూదా కొరకు ధర్మ పోరాట దీక్ష పేరుతో కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక హెూదాని తాకట్టు పెట్టారని ఎద్దేవా చేశారు. మాకు 25 ఎంపీలు ఇవ్వండి ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హెూదా నేను తీసుకొస్తా అని చెప్పిన వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక హెూదాను మరోసారి బిజెపికి వారి సొంత ప్రయో జనాల కోసం తాకట్టు పెట్టారని తెలిపారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ముఖ్య నాయకులు రాహుల్ గాంధీ తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్కు 10 సంవత్సరాల ప్రత్యేక హెూదా ప్రకటిస్తామని తెలియ జేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇచ్చే హామీలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో లిపీలేరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుబ్బ శ్రీకాంత్ రాష్ట్ర ఉపాధ్య క్షులు అమృత తేజ, కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ యూసఫ్, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు సంపత్, జిల్లా నాయకులు చెన్న కృష్ణ,రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# అమృతనగర్ రోడ్ షోలో రాచమల్లు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ మండలంలోని కొత్తపల్లి పంచాయతీ పరిధి లోని అమృతనగర్‌లో బుధవారం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం నిర్మూలన కోసం, పేద ప్రజల అభివృద్ధి కోసం కృషి చేసిన పార్టీ వైసీపీని ప్రజలు ఆదరించాలని పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసే ఏకైక పార్టీ వైసీపీనే అని తెలిపారు.గత ప్రభుత్వానికి తమ ప్రభుత్వానికి వ్యత్యాసాలను గమనించాలని కోరారు. కూటమి హామీలు అమలుకు సాధ్యం కావని తెలిపారు. చంద్రబాబు మాటలు విని ఓట్లు వేస్తే 5 సంవత్సరాలు ఇబ్బందులకు గురి కాక తప్పదన్నారు. కావున ప్రజలు గమనించి రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకి ఓట్లు వేసి తనను, అవినాష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మల్లెల మురళీధర్ రెడ్డి, మార్తల ఓబుళరెడ్డి, లక్కిరెడ్డి పవన్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పసుపు సైన్యం దండయాత్ర

కాశి నాయన మేజర్ న్యూస్ :- కాశి నాయన మండలం బద్వేల్ నియోజకవర్గంలో కర్నాటి వెంకట్ రెడ్డి ప్రచారం చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ ఎన్డీఏ మ్యానిఫెస్టోను ప్రజలకు తెలియపరిచాడు ఎంపీ అభ్యర్థి సైకిల్ గుర్తుపై ఓటు వేయమని వివరించారు. కార్యక్రమంలో కర్నాటి వెంకటరెడ్డి కర్నాటి సుబ్బారెడ్డి బోయిల శేషారెడ్డి మిద్దెల యువ నాయకుడు జయరాం ఆ గ్రామ పెద్దలు యువకులు భారీ సంఖ్యలో పాల్గొని ఎన్నికల ప్రచారాన్ని ఉరకలెత్తించారు

# సుస్థిరపాలన దేశాభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

## ఇంటింటి ప్రచారంలో నర్రెడ్డి తులసిరెడ్డి, విజయజ్యోతి



బద్వేలు మేజర్ న్యూస్: దేశ రాజకీయ పాలనలోనే సుదీర్ఘ చరిత్ర అనుభవం కలిగిన కాంగ్రెస్ పార్టీ సుస్థిర పాలన దేశాభివృద్ధి వంటి విస్తృత లక్ష్యాల కోసం పని చేస్తుందని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా పనిచేసే కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ఓటర్లంతా సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ మీడియా చైర్మన్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. బుధవారం బద్వేలు,బి.కోడూరు మండలాల్లోని గొడుగు నూరు పుటాయపల్లె చింతల చెరువు బయనపల్లె దంతరపల్లె,రాజుపాలెం మునెల్లి తదితర గ్రామాలలో అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయ జ్యోతితో కలిసి విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ రాష్ట్ర విభజనకు మద్దతునిచ్చిన బిజెపి టిడిపిలు తెర వెనక సారథ్యం నిర్వహించి ఆంధ్రప్రదేశ్‌ను రెండుగా విడగొట్టడానికి ప్రధాన కారణం అయ్యారని ఆ నేపాన్ని కాంగ్రెస్ పార్టీ పైకి నెట్టి రాజకీయంగా పబ్బం గడుపుకోవాలని ప్రయత్నిస్తున్న ప్రతిపక్షాల కుట్రలను మేధావంతులైన రాష్ట్ర ప్రజలు తిప్పి కొట్టాలని ఆయన పేర్కొన్నారు పేదలకు పక్కా ఇల్లు లౌకికవాదం వంటి అంశాలు కాంగ్రెస్ పార్టీ ఏలు బడిలోనే సమర్ధవంతంగా అమలు అవుతాయని కల్లబొల్లి కబుర్లు చెప్పే ప్రాంతీయ పార్టీ అయినా తెలుగుదేశం జాతీయ పార్టీ అయిన బిజెపిలు కుల మత విద్వేషాలను రెచ్చగొట్టి ఓట్లు పొందేందుకు చేస్తున్న ప్రయత్నాలను చూస్తుంటే అధికారం కోసం నేతలు ఎంతటి నీచయానికైనా దిగజారుతారని చెప్పకనే చెప్పవచ్చు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయజ్యోతి మాట్లాడుతూ మహిళలకు మైనార్టీలకు దళితులకు సుదీర్ఘకాలం అండగా నిలిచి వారి అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటం చేసిన హస్తం గుర్తుపై రాష్ట్ర ప్రజలకు మమకారు వీడలేదని రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఓటు ద్వారా ప్రతిపక్షాల కుట్రలను తిప్పి కొట్టాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి.కోడూరు మండల అధ్యక్షుడు గుర్రప్ప బద్వేలు పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి బండి జకరయ్య నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

Format C-1

(for candidate to publish in Newspapers TV)

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate BATHALA RAMANAIAH **son of VENKATESH Aged 49 years, resident of 8/1/239-1, Sri Ramanjaneya Nagar, TGP Colony Road, Badvel Town & Mandal, YSR District, ANDHRA PRADESH.

Name of political party : **JAI BHARATH NATIONAL PARTY**

Name of Election : A.P. PARLIAMENTARY CONSTITUENCY

*Name of Constituency: **24 – RAJAMPET PARLIAMENTARY CONSTITUENCY**

1. BATHALA RAMANAIAH (name of candidate) a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases:

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Not Applicable | Cr.No.445/ 2023 | The case was charged but not taken on file so for in P.S. | U/s.147,447,427,120(B) 506, r/w. 34 IPC and Sec.3(1)(g)(D)(r)(s) and Sec.3(2)(Va) of SC(POA) Amendment Act and the case was charged but not taken on file so for in P.S. |

(B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court & Date(s) of Order(s) | Description of offence(s) & punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| 1 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

| Name of the Constituency | Name of the Candidate | Pending Criminal cases | | Details about cases of Conviction for criminal offence | | |
|---|---|---|---|---|---|---|
| | | Name of court case No. & Status of the case(s) | Section of the Acyconcerned & Brief description of offence(s) | Name of the court and Date of order | Description offence(s) & Punishment imposed | Maximum punishment imposed |
| 24-RAJAMPET PARLIAMENT | BATHALA RAMANAIAH | Charge sheet not filed Investigation pending in P.S. | U/s.147,447,427, 120(B) 506, r/w. 34 IPC and Sec.3(1)(g)(D)(r)(s) and Sec.3(2)(Va) of SC(POA) Amendment Act and the case was charged but not taken on file so for in P.S. | Not Applicable | Not Applicable | Not Applicable |

**Sd/- BATHALA RAMANAIAH**
**MP CONTESTING CANDIDATE, 24-RAJAMPET MPC (AP)**

సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
09 గురువారం, మే 2024 పేజీలు: 08


# నేడు రాజంపేటకు జగన్ రాక

### పాత బస్టాండ్ లో బహిరంగ సభ - భారీగా హాజరుకానున్న వైకాపాశ్రేణులు



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి గురువారం నాడు రాజంపేటలో జరిగే బహిరంగ సభకు హాజరుకానున్నారని వైకాపా వర్గాలు తెలియజేసాయి. గురువారం మూడు గంటలకు సమయంలో పాత బస్టాండ్ నందు జరిగే సభలో ఆయన పాల్గొంటారని, ఈ సభకు పెద్ద ఎత్తున వైకాపా శ్రేణులు హాజరు కావాలని వైకాపా వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటికే భారీగా జన సమీకరణ కోసం నాయకులు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం. ఇటీవల రాజంపేటకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ రావడం, టిడిపి అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించడం, ఇప్పుడు వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి రాజంపేటలో పర్యటిస్తుండడంతో రాజంపేటలో ఈసారి జరుగుతున్న ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకంగా మారాయి. మరి చూడాలి అగ్ర నేతల పర్యటనలతో ఎవరికి మేలు జరుగుతుందో. మొత్తానికి వైఎస్ జగన్ పర్యటనను విజయవంతం చేసేందుకు వైకాపా శ్రేణులు పూర్తిస్థాయిలో సంసిద్ధమయ్యారు.

## కడప స్టీల్ ప్లాంట్
# వైఎస్ఆర్ కళ

### స్టీల్ ప్లాంట్ కోసం ఢిల్లీలో ఒక్క నాడైనా అవినాష్ ఉద్యమం చేశాడా
### స్టీల్ ప్లాంట్ ను శంకుస్థాపన ప్రాజెక్టుగా మార్చిన జగన్
### పిసిసి చీఫ్ షర్మిలా రెడ్డి



వేంపల్లె,మేజర్న్యూస్: సిఎం జగన్ మోహన్ రెడ్డి నా అన్న కాబట్టి ఎన్నికల్లో ఇచ్చే డబ్బులు అన్ని అంతా చెల్లి కోసమే కాబట్టి జగనన్న నా గెలుపు కోసమే డబ్బులు ఇస్తున్నాడని అందరూ నాకు ఓటు వేసి ఎంపిగా గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ పిసిసి చీఫ్, కడప ఎంపి అభ్యర్థి షర్మిలా రెడ్డి అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వేంపల్లెలోని వైఎస్ఆర్ సర్కిల్ లో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కడప ఎంపి అభ్యర్థి వైఎస్ షర్మిలా రెడ్డి మాట్లాడుతూ రాయలసీమలో అన్నలు చెల్లెల్ని ఎలా చూసుకుంటారో తెలుసు కదా అన్నారు. ఆడబిడ్డ ఇంటికి వచ్చి నోరు తెరిచి అడిగితే ఏ అన్న అయినా కాదంటాడా అన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి ఏనాడైనా జిల్లా ప్రజల కోసం పని చేశారని ఆమె ప్రశ్నించారు. కడప స్టీల్ ప్రాజెక్ట్ వైఎస్ఆర్ కళ అన్నారు. కడప స్టీల్ ప్లాంట్ వచ్చి ఉంటే జిల్లా ప్రజలకు

## రాజంపేట బిజెపి అభ్యర్థి
# కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించండి
### ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ



పీలేరు, మేజర్న్యూస్ : రాజంపేట రాజంపేట బిజెపి అభ్యర్థి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించి ఢిల్లీకి పంపించాలని అలాగే ఎన్డీఏ అసెంబ్లీ అభ్యర్థులను కడప చిత్తూరు తిరుపతి ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓటర్లకు పిలుపునిచ్చారు. ఆయన బుధవారం పీలేరు నియోజకవర్గం మండల కేంద్రమైన కలికిరి సైనిక్ స్కూల్ మైదానంలో బహిరంగ సమావేశంలో ప్రసంగించారు. దేశం కానీ రాష్ట్రం కానీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే సుస్థిరమైన ప్రభుత్వం ఉండాలని కడప బెంగళూరు రైల్వే లైన్ కడప విమానాశ్రయం అభివృద్ధి చేస్తామని రాష్ట్రానికి బుల్లెట్ ట్రైన్ వచ్చేలా చేస్తామని ఆయన తెలిపారు. రాయలసీమ అభివృద్ధి చెందాలంటే ఎండి అభ్యర్థులను గెలిపించాలని వచ్చే ఐదు సంవత్సరాలలో రైతులను ఆర్థికంగా ఎదిగేలా చేస్తామని నిరుద్యోగులకు ఉద్యోగలు, ఉపాధి హామీ కల్పిస్తామని ఆ ప్రాంతాల అభివృద్ధికి మరింత నిధులు మంజూరు చేయిస్తామని నరేంద్ర మోదీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఒక విచ్చినకర పార్టీ అని బిజెపి ప్రభుత్వం దేశాన్ని సమగ్రంగా సంక్షేమంగా ఉండేలా చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రం దేశాన్ని మూడు ముక్కలు చేయాలని చూస్తూ ఉన్నదని ఆ పార్టీ ప్రభుత్వ పాలనలో అరాచకాలు ఎక్కువయ్యాయని. ఆ పార్టీకు మైండ్ సెట్ సరిగా లేదని రాహుల్ గాంధీ పేరు ప్రస్తావించకుండా పరోక్షంగా విమర్శించారు ఆర్టికల్ 374 సి ఎ ఎ లను తప్పుదావ పట్టిస్తున్నదని చివరకు అమెరికాలో కూడా మన దేశానికి చెడ్డ పేరు వచ్చేలా ప్రసంగించిందని నరేంద్ర మోదీ తీవ్రంగా విమర్శించారు ఆయన నాలుగు పది నిమిషాలకు వేదిక పైకి వచ్చారు. అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోదీ 10 సంవత్సరాల మునుపు




### ఒక్కో ఓటు విలువ రెండు వేలు - పంపకాలు మొదలు పెట్టిన పార్టీలు
### అసలైన పండగ మొదలైంది అంటున్న ప్రజలు - నోట్ల కోసం ఎదురు చూస్తున్న ఓటర్లు

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: అసలైన ఓట్ల పండగ మొదలైంది. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ ఓటుకు నోటు అనే పథకాన్ని ప్రధాన పార్టీలు పక్కాగా అమలు చేస్తూ ఓటర్ల కొనుగోలుకు తెరతీసాయి. గత రెండు రోజుల నుండి అనేక నియోజకవర్గం ఓటర్లకు నోట్ల పంపిణీ జోరుగా కొనసాగుతున్నాయి. ప్రధాన పార్టీల అభ్యర్థులకు సంబంధించి వ్యక్తులు స్థానిక నాయకులతో కలిసి ఓటుకు నోటు ఇస్తూ తమ పార్టీకే ఓటేయాలని జోరుగా ప్రచారం చేస్తున్నారు. డోర్ టు డోర్ ఓటుకు నోటు అందిస్తున్నారు. ఇప్పటికే అన్నమయ్య జిల్లాలోని అనేక నియోజకవర్గాలలో ఒక ప్రధాన పార్టీ ఈ తంతును దాదాపు పూర్తి చేసింది అని చెప్పాలి. ఓటుకు రెండు వేలు చొప్పున ఓటర్లకు పంచి పెడుతూ తమ పార్టీకి ఓటేయాలని బహిరంగంగానే ఓట్లు కొనుగోలు చేస్తున్నారు. ప్రధాన పార్టీలు ఈ విధంగా ఓట్లు కొనుగోలు చేస్తూ ముందుకు వెళ్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ముఖ్యంగా రాజంపేట రైల్వే కోడూరు నియోజకవర్గాలలో బహిరంగంగానే ఇండ్ల వద్దకు ఓటర్లను పిలిపించుకొని నోట్లు పంచుతున్న ఎవ్వరు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. ఎందుకంటే రాజ్యాంగం కల్పించిన హక్కును స్వయంగా ఓటర్లే అమ్ముకుంటుండడంతో ఇక ఎవరూ ఏమి చేసే పరిస్థితి కనిపించడం లేదు. ఎవరు ఎక్కువ ఇస్తారా అని ఓటర్లు కూడా ఎదురు చూస్తుండడంతో పార్టీల పని మరింత సులువు అయింది. బహిరంగంగానే నోట్లో పంపిణీ జరుగుతుంది. అయినా పట్టించుకునే నాధుడు లేదు. మొత్తానికి సంక్షేమ పథకాలు, 6 గ్యారంటీలు ప్రధాన పార్టీలను గెలిపిస్తాయని నమ్మకం లేకపోవడంతో జోరుగా ఓట్లను కొనుగోలు చేస్తూ ఇలాగైనా గెలవాలని పార్టీ ఆలోచిస్తూ ఉండడం దురదృష్టకరం.

#### అధికార యంత్రం ఎక్కడ?

జోరుగా ఓటుకు నోటు కొనసాగుతుంటే అరికట్టాల్సిన అధికారులు ఎక్కడ ఉన్నారో అర్థం కావడం లేదని పలువురు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. ఓటుకు 2 వేలు చొప్పున జిల్లా అంతట పంపకాలు జరుగుతున్న అధికారులకు తెలియకపోవడం విడ్డూరంగా ఉందని, ప్రధాన పార్టీల నాయకులు గుట్టు చప్పుడు కాకుండా తమ పని తాము కానిస్తూ, మొత్తానికి రాజ్యాంగం కల్పించిన హక్కును పచ్చ నోటుతో కొనుగోలు చేస్తూ గెలుపు దిమాలో

4లో

## పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు



కడప, మేజర్న్యూస్: జిల్లాలో సార్వత్రిక ఎన్నికలకు సంబందించిన పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. బుధవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా.. ఎన్నికల సన్నద్ధత, ప్రవర్తనా నియమావళిపై జిల్లా ఎలెక్షన్ కంట్రోల్ రూమ్ ప్రత్యేక పర్యవేక్షకులు, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, డిఆర్వో గంగాధర్ గౌడ్‌తో కలిసి.. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఇప్పటికే నామినేషన్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్, ఎన్నికల అధికారులకు, సిబ్బందికి రెండవ దశ శిక్షణా కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. వచ్చే శుక్రవారం సాయంత్రం 5.00 లకు నిర్వహించే పొలిటికల్ ప్రతినిధుల సమావేశానికి జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ హాజరవుతున్నారని.. ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేయవచ్చన్నారు. అలాగే శనివారం సాయంత్రం 4.00 గంటలకు పొలిటికల్ ప్రతినిధుల సమావేశం నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని మొత్తం 2035 పోలింగ్ స్టేషన్ల వద్ద పోలీసులతో

4లో

# డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారిని వరించిన అత్యున్నత పదవి

### - లయన్స్ క్లబ్ జోన్-1 చైర్ పర్సనుగా ఎంపిక




మదనపల్లె,మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి సేవలకు మరో అత్యున్నత పదవి వరించింది.లయన్స్ క్లబ్ జోన్-1 చైర్ పర్సనుగా ఎంపికయ్యారు.మదనపల్లి లైన్స్ క్లబ్ అధ్యక్షులుగా రెండు సంవత్సరాలు సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వర్తించిన విషయం విధితమే.ఈ నేపథ్యంలో ఇటీవల బెంగుళూరు నందు జరిగిన లయన్స్ ఇంటర్నేషనల్ టీం ఉత్సవ్ 2024 - 25కుగాను రీజనల్ చైర్ పర్సన్ మరియు జోన్ చైర్ పర్సన్లను ప్రకటించారు.ఇందులో భాగంగా మదనపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వరుసగా రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్న డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారికి లయన్స్ క్లబ్ జోన్ -1 చైర్ పర్సనుగా పదోన్నతి లభించడంపై లయన్స్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.గత రెండు సంవత్సరాల కాలంలో మదనపల్లి లయన్స్ క్లబ్ సేవలను విస్తృతం చేయడంతోపాటు ప్రజలకు చేరువ చేశారు.అంతేకాకుండా లయన్స్ క్లబ్ అంటే కేవలం కంటి వైద్య సేవలకు మాత్రమే పరిమితం అనే ఆలోచనను చరిపివేసి అన్ని రకాల సేవలకు ముందుంటుందని చాటి చెప్పారు.లయన్స్ క్లబ్ సేవల పట్ల ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారు.జోన్ చైర్ పర్సన్ గా మరింత సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వహించి లయన్స్ క్లబ్ సేవలను విస్తృతం చేయడంతోపాటు ప్రజలకు చేరువ చేయడంలో సత్ఫలితాలు సాధిస్తారన్న విశ్వాసాన్ని పలువురు వ్యక్తం చేశారు.తనపై నమ్మకం ఉంచి లయన్స్ క్లబ్ జోన్ -1 చైర్ పర్సనుగా నియమించడంపై డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి ఆనందం వ్యక్తం చేశారు.ఈ పదవి తన బాధ్యతను మరింత పెంచిందని,భవిష్యత్తులో లయన్స్ క్లబ్ సేవలను విస్తృతం చేస్తానని ఆయన స్పష్టం చేశారు.తనకు ఈ పదవి దక్కడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

# అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీని గెలిపిద్దాం



ఖాజీపేట మేజర్ న్యూస్: రాష్ట్రంలో అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని తెలుగుదేశం పార్టీ గెలిపించుకోవాలని టిడిపి నాయకురాలు దుగ్గిరెడ్డి సరళ అన్నారు. ఇందుకోసం ప్రజలం దరూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. బుధవారం మండల పరిధిలోని కూనవారిపల్లె గ్రామం లో తెలుగుదేశం నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మైదు కూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటిం టికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి నాయకులు బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి, గంగవరం ఆదినారాయణ రెడ్డి (బాబు) మాట్లా డుతూ వచ్చే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్, ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేయవలసిందిగా ప్రజలను అభ్యర్థించారు. అనంతరం చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మామిళ్ళ కృష్ణారెడ్డి, ప్రతాప్ రెడ్డి, రెడ్డేరి సుబ్బిరెడ్డి, గడ్డం జానకిరామ్, గడ్డం గంగి నాయుడు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్డీఏ అభ్యర్థుల రోడ్ షో



యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండల పరిధిలోని పలు గ్రామాలలో ఎన్డీఏ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, కడప పార్ల మెంటు అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి బుధవారం చిలమకూరు, ఖర్చుకుంటపల్ల రంగసా పురం, దండు పల్లె, చిర్రాజు పల్లె, వలసపల్లె మండలంలోని పలు గ్రామాలలో రోడ్ షో నిర్వహించారు. కార్యక్రమంలో అభ్యర్థులు మాట్లాడుతూ మన రాష్ట్రం అభివృద్ధి కావాలంటే మన రాష్ట్రంలో టిడిపి రావాలని కేంద్రంలో బిజెపి ప్రభుత్వాలు వస్తే తప్ప రాష్ట్ర అభివృద్ధి జరగదు అన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం వస్తే యువతకు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటా యన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి మాట్లా డుతూ జమ్మలమడుగు నియోజకవర్గ అభివృద్ధి కావాలంటే నన్ను ఎమ్మెల్యేగా గెలిపించండి తప్ప కుండా అభివృద్ధి ఏంటో చూపిస్తాను అన్నారు. ఎంపీ అభ్యర్థికి సైకిల్ గుర్తుపై, కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ వారి దగ్గర డబ్బులు తీసుకుని టిడిపికి ఓట్లు వేయండి

### మాజీ మునిసిపల్ చైర్మన్ జబిఉల్లా



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ సోమవారం జరుగనున్న ఎన్నికలలో ప్రధానంగా వైసిపి,టీడీపీ పార్టీలు బరిలో ఉన్నాయని, ఈ సందర్భంగా గతంలో ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, టిడిపి జెండా ఎగరనివ్వను అని చేసిన వ్యాఖ్యలపై టిడిపి నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వైఎస్ జబిఉల్లా తనదైన శైలిలో స్పందిస్తూ రాచమల్లుకు ఎందుకు ఓటువెయ్యాలి? ఎందుకు ఓటు వేయకూడదు? అనే అంశాలపై ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, బీసీ కులానికి చెందిన నందం సుబ్బయ్య హత్యను ప్రస్తావిస్తూ, ఇప్పటికీ హత్యకు కారకులైన నిందితులు శిక్ష పడలేదని, బీసీలను భయపెట్టాలని చూస్తూ యాదవ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్‌ను పక్కన పెట్టారని, గతంలో అతన్ని కూడా బెదిరించిన కారణంగా ప్రస్తుతం రమేష్ యాదవ్, స్థానికంగా ఉనికి కోల్పోయారని, ప్రోటోకాల్ ప్రకారం రమేష్ యాదవ్ ను ఏ కార్యక్రమానికి ఆహ్వానించక పోవటాన్ని చేశారన్నారు.ఓటుకు నోటు ఇవ్వటానికి సిద్ధపడ్డ వైసిపి నాయకులు ఈ ఎన్నికలలో వేల రూపాయలు ప్రతి ఓటుకు ఇచ్చిన ఆశ్చర్య పోవలసిన అవసరం లేదని, అయితే వైసీపీ వారి దగ్గర డబ్బులు తీసుకుని టిడిపికి ఓట్లు వేయండి అంటూ జబీఉల్లా తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి పెద్దాయనగా పిలువబడే వరదరాజుల రెడ్డి సరైన వారిని ప్రజల నిర్ణయించుకున్నారని, కావున ప్రజలు వరదను గెలిపించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, అసాంఘిక కార్యకలాపాలు అంతమొందించి ప్రజలు ప్రశాంతంగా ఉండాలంటే ఈ ఎన్నికలలో టిడిపి అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డిని గెలిపించుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పాణ్యం సావిత్రమ్మ, పాణ్యం సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు



పుల్లంపేట, మేజర్ న్యూస్ సార్వత్రిక ఎన్నికల ప్రచార కార్య క్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని అనంతం పల్లి పంచాయతీ నందు మండల జెసిఎస్ కన్వీనర్ నాగి రెడ్డి హరినాథరెడ్డి ఆధ్వర్యంలో గడపగడప ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, కొల్లం యశ్పాల్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గడపగడప తిరిగి మేనిఫెస్టో పై ఓటర్లకు అవగాహన కల్పించారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని పేర్కొ న్నారు. జానకిపురం చాపల హరిజనవాడ అనంతంపల్లి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవా లన్నారు. లేకపోతే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని తెలియ జేశారు. పెన్షన్దారులకు ఉదయం నిద్ర లేవగానే పెన్షన్ అందాలంటే మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి సీఎం కావాలని అవ్వతాతలకు తెలియజేశారు. సంక్షేమ అభి వృద్ధి రెండు కల్లుగా భావించి సంక్షేమ పాలన అందించిన ఘనత ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని తెలిపారు. రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని, రైల్వే కోడూరు నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కొరమట్ల శ్రీనివాసులను ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించవలసిన ప్రార్ధనగా తెలియజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సయ్యద్ ముస్తాక్, మూరి శంకర్ రెడ్డి, రెడ్డయ్య రెడ్డి, రెడ్డి పల్లి మాజీ సర్పంచ్ రమణారెడ్డి, జాగ్వారిపల్లి ఉపసర్పంచ్ రాజమౌలాల్ రెడ్డి, మడగలం శ్రీనివాసులు, ముక్రం, మూగ వెంకటరెడ్డి, కొండేటి భాస్కర్, మనీ, నరసింహ, ఈశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు భారీగా పాల్గొనడం జరిగింది.

# మా నాన్నపై, నాపై అనవసరంగా వివేకా హత్య కేసు మోపారు

### వైయస్ అవినాష్ రెడ్డి



లింగాల మేజర్ న్యూస్ :- పులివెందుల నియోజక వర్గం లోని లింగాల మండల కేంద్రం లో వైసీపీ ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి రోడ్ షో నిర్వ హిం చారు. ఈ రోడ్‌షోకు భారీ ఎత్తున ప్రజలు వైసీపీ కార్యకర్త లు, నాయకులు హాజ రయ్యా రు. ఈ రోడ్ షోలో వైఎస్ అవినాష్ రెడ్డి వైఎస్ వివేకా హత్యపై కీలక వ్యాఖ్యలు చేశారు.మా పై అనవసరంగా వైఎస్ వివేకా హత్య కేసు మోపారని నన్ను, మా నాన్నను చాలా ఇబ్బందులకు గురి చేశారని వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. జైల్లో నాన్నను కలిసినప్పుడల్లా తనకు తెలిసి జీవితంలో ఎవరికి ఏ పాపం చేయలేదని దేవుడు ఎందుకు ఇలా ఇబ్బంది పెడుతున్నాడు ఎం దుకు ఇలా జరుగుతోంది అని నాతో అంటూ బాధపడే వారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవుని దయ, మీ అందరి చల్లని దీవెనలతో ఇటీవల నాన్నకు బెయిల్ వచ్చిందన్నారు. మా కుటుంబంలో ఇద్దరు అక్కలు చంద్రబాబు ట్రాప్‌లో పడి పోయారని వైఎస్ అవినాష్ రెడ్డి ఆరోపించారు. వాళ్ల డైరెక్షన్లో వీళ్లు నడుచు కుంటున్నారని ఆయన అన్నారు. దయచేసి ప్రజలు చంద్రబాబు ట్రాప్‌లో పడకుండా వైయస్ జగన్మోహన్ రెడ్డికి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి, తనకు తోడుగా ఉండాలని ప్రజలను కోరారు. తప్పకుండా ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి రాష్ట్రంలోని అత్యధిక మెజారిటీ వచ్చేలా ఓట్లు వేసి గెలి పించాలని కోరుతున్నానన్నారు. ఏ తప్పు చేయనప్పుడు భగవంతుడు ఎల్లప్పు డూ తోడుంటాడు.. తాత్కాలికంగా కష్టాలు వచ్చినా వాటి వల్ల ఇబ్బంది కలగ కుండా దేవుడు తోడుంటాడు.. ఇది తాను నమ్మిన సిద్ధాంత మన్నారు. “నేను సౌమ్యుడిని కావచ్చు నా మాట మెత్తగా రావచ్చు కానీ నా గుండె గట్టిది.. ఎన్నింటినైనా ఎదుర్కొనే ధైర్యం నాకుంది. ఎన్ని వచ్చిన ఎదురు నిల బడతా..” అని వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి తో పాటు లింగాల మండలం ఇంచార్జ్ వైయస్ అభిషేక్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కడప స్టీల్ ప్లాంట్ వైఎస్ఆర్ కళ

మొదటిపేజీ తరువాయి

లక్షల్లో ఉద్యోగాలు వచ్చేవని చెప్పారు. ఎంపీగా అవినాష్ రెడ్డికి భాధ్యత లేదా అన్నారు. ఒక రోజు కూడ పార్లమెంట్ లో పోరాటం చేయలేదని చెప్పారు. సిబిఐ కేసులకు తప్పా ఎంపి అవినాష్ రెడ్డి ఢిల్లీకి పోడని చెప్పారు. కడప స్టీల్ శంకుస్థాపన ప్రాజెక్ట్ గా మార్చారని చెప్పారు. అవినాష్ రెడ్డి గెలిస్తే జైలుకి వెళ్లి కలవాలని చెప్పారు. ఇలాంటి వారికి గెలిపించడం అవసరమా అన్నారు. సొంత నియోజక వర్గంలో జగన్ ఇచ్చిన హామీలు నెరవేరలేదని చెప్పారు. పులివెందుల మైక్రో ఇరిగేషన్ పథకం అన్నాడు కాని తట్టెడు మట్టి తీయలేదని చెప్పారు. గండికోట రిజర్వాయర్ 365 రోజులు నీళ్ళు ఉండేలా చూస్తా అని చెప్పి ఒక్క హామీ నెరవేరలేదని చెప్పారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ జలయజ్ఞం కింద 54 ప్రాజెక్ట్ లు కట్టారని చెప్పారు. పెండింగ్ లో ఉన్న 42 ప్రాజెక్ట్ లకు వారసుడైన జగన్ పాలనలో దిక్కులేదని విమర్శించారు. 5 ఏళ్లు సీఎం గా ఉండి ఎంతో చేయాలని చెప్పారు. కాని కనీసం చదువుకున్న బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వలేదని అన్నారు. జాబ్ క్యాలెండర్ అని మోసం చేసి 2.35లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తా అన్నాడని తెలిపారు. సీఎం అయ్యాక ఎర్రగుంట్లలో ఒక వాగ్దానం చేశాడట అన్నారు. 30 వేల ఎలక్ట్రికల్ కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని చెప్పి వారిని కూడ మోసం చేశాడని తెలిపారు. సీఎం అయ్యాక ఒక్క రోజు అపాయింట్ మెంట్ ఇవ్వలేదని తెలిపారు. వైఎస్ఆర్ కి జగన్ పాలనకు పొంతనే లేదని అన్నారు. ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చిన వ్యక్తి వైఎస్ఆర్ అన్నారు. తపన అంటే వైఎస్ఆర్ ది అన్నారు. 5 ఏళ్లలో జగన్ శంకుస్థాపన తప్పా ఏమి లేదని విమర్శించారు. ఇదేనా వైఎస్ఆర్ బిడ్డ లక్షణం అన్నారు. 3 వేల కోట్లతో ధర స్థిరీకరణ నిధి అన్నాడు. ఒక్క రూపాయి పరిహారం ఇవ్వలేదని తెలిపారు. మద్య నిషేధం అని మోసం చేశాడని తెలిపారు. ఓట్లు అడగను అని చెప్పి మోసం చేశాడని తెలిపారు. జగన్ ఏ బ్రాండ్ అమ్మితే అదే కొనాలని విమర్శించారు. మద్యం అమ్మకాల పేరుతో మాఫియా రాజ్యం ఎలుతున్నట్లు చెప్పారు. వివేకా తండ్రి తర్వాత తండ్రి అంతటి వాడని ఆయన్ను హత్య చేస్తే ఈ రోజు వరకు సమాధానం లేదని చెప్పారు. హత్యను హార్ట్ ఎటాక్ అని చెప్పారని తెలిపారు. సీబీఐ విచారణ అంటే జగన్ కి ఎందుకు భయం అన్నారు. ఎందుకు విచారణ వద్దు అన్నారు. సునీత తొక్కని గడప లేదని విమర్శించారు. 5 ఏళ్లు పోరాటం చేస్తున్నా న్యాయం లేదని అన్నారు. వివేకా రక్తం గడ్డ మీద న్యాయం కోసం ఘోషిస్తుందని చెప్పారు. ప్రజా కోర్టులో న్యాయం కోసం వచ్చాం అన్నారు. న్యాయం చేయండి మీ ఆడ బిడ్డలుగా అడుగుతున్నాం అన్నారు. న్యాయం చేయండి కొంగు చాపి న్యాయం అడుగుతున్నామని కోరారు. మే 13న జరిగే ఎన్నికల్లో కడప ఎంపిగా తనకు, ఎమ్మెల్యేగా ధృవకుమార్ రెడ్డిలను గెలిపించేందుకు హస్తం గుర్తుకు రెండు సార్లు బటన్ నొక్కాలని షర్మిలా రెడ్డి కోరారు. ఈ బహిరంగ సభలో కాంగ్రెస్ నాయకులు, ఆమ్ ఆద్మీ పార్టీ, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఫేర్ వెల్ డే



చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్: స్థానిక కడప రాయచోటి రింగ్ రోడ్డు లోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఫేర్ వెల్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ యువత చేతుల్లోనే భవిష్యత్తు ఉంటుందని,ఎవరైతే క్రమశిక్షణతో ఉండి పెద్దల పట్ల గౌరవం,సమాజం పట్ల అంకితభావం కలిగి ఉంటారో వారి అనుకున్న లక్ష్యాలను గమ్యాలను చేరుకుంటారని, సెల్ఫ్ కాన్ఫిడెన్స్ ఎంత ముఖ్యమో సెల్ఫ్ డిసిప్లిన్ అంతే ముఖ్యమనారు, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు, ఇంజనీరింగ్ విద్యార్థులు పరిశోధన వైపు దృష్టి పెట్టి ఆ దిశగా రాణించాలన్నారు, విద్యార్థులు ఉద్యోగం చేయడంతో పాటు ఉద్యోగాలను సృష్టించే స్థాయికి ఎదగాలన్నారు, ఈ కార్యక్రమంలో అన్ని విభాగాధి పతులు అధ్యాపకులు, అధ్యాప కేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సంక్షేమ ఫలాలు

### తులసి రెడ్డి,



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల పట్టణంలో, మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ తులసి రెడ్డి, కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు అన్వర్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అనేక సంక్షేమ పథకాలు ఉన్నాయని, ఇంట్లో ఎంతమంది అర్హత ఉంటే అంతమందికి పెన్షన్ అందజేస్తామని, 500 రూపాయలకే గ్యాస్ అందిస్తామని, కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మరుక్షణమే ప్రత్యేక హెూదాపై తొలి సంతకం పెడతామని, రాహుల్ గాంధీ గారు చెప్పారని కాబట్టి కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం రెండు కూడా జరుగుతాయని, ప్రజల విజ్ఞతతో ఆలోచించి పార్లమెంట్ అభ్యర్థిగా షర్మిలా రెడ్డికి మరియు బద్వేల్ అసెంబ్లీ అభ్యర్థిగా విజయ జ్యోతికి ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వామ పక్షాల నాయకులు, పిడుగు మస్తాన్, వీరయ్య, చెన్నయ్య తదితర కాంగ్రెస్, వామపక్షాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్:స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ లో ఈశ్వరమ్మ (60) అనే వృద్ధురాలు చికిత్స పొందుతూ అనారోగ్యంతో మంగళవారం ఉదయం మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి బుధవారం అదే రోజు సాయంత్రం చిన్న 32 సం" వ్యక్తి కి హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. .ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు, అహమ్మద్ హుస్సేన్ కృప అగ్ని షారున్ ట్రస్ట్ సభ్యులు పాపిషెట్టి వెంకట లక్షుమ్మ సుమన్ బాబు,పి.పవన్ సాయి, సురేష్ రవి మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్దులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే 91 82972 53484, 91 9182244150. ఈ నెంబర్లను సంప్రదించవలసిందిగా కోరారు.

## అభివృద్ధి, సంక్షేమం కావాలంటే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఫ్యాన్ గుర్తుకే మీ ఓటు వేయండి

### ఎన్నారై యువనాయకుడు మదన్ రెడ్డి



వీరబల్లి మేజర్‌న్యూస్: రాజంపేట నియోజకవర్గానికి అభివృద్ధి సంక్షేమం కావాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథరెడ్డి ఫ్యాన్ గుర్తుకు మీ ఓట్లు వేసి వేయించి గెలిపించాలని రాజంపేట నియోజకవర్గం ఎన్ఆర్ఐ యువ నాయకుడు విజయ సాగర్ రెడ్డి అలియాస్ మదన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్ల పాలనలో నవరత్నాల పథకాలను ప్రవేశపెట్టి ఇచ్చిన హామీలను 100శాతం నెరవేర్చడమే కాకుండా చెప్పనివి కూడా ఎన్నో పథకాలు చేసి పేద ప్రజలకు అండగా నిలిచారన్నారు ఇలాంటి ముఖ్యమంత్రికి మరోసారి అవకాశం ఇచ్చినట్లయితే మరిన్ని పథకాలతో 2024లో ముఖ్యమంత్రి తో మరింత అభివృద్ధి తో పాటు సంక్షేమం ప్రజలకు అందుతుందన్నారు ప్రతి ఒక్కరూ ఆలోచించి అభివృద్ధి సంక్షేమం కోసం ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలంటూ ఆయన కోరారు.

## సంక్షేమ పథకాలే జగన్ను గెలిపిస్తాయి



కలసపాడు మేజర్ న్యూస్ :కలసపాడు మండలంలోని సింగరాయ పల్లి గ్రామంలో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధా ఎంపీ అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డిను గెలిపిం చాలని ఓటర్లకు గుర్తులను చూపిస్తూ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో నిర్వహించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి బద్వేల్ తాలూకాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రచార కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నారెడ్డి విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రెండవసారి మన జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని తెలియజేశారు. సంక్షేమ పథకాలు ప్రజలందరికీ మరల అందాలంటే వైసిపి అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఎంపిటిసి దామోదర్ రెడ్డి స్థానిక సర్పంచ్ సంజీవ్ రాజు కలసపాడు జేఏసీ కన్వీనర్ చిత్తా రాజశేఖర్ రెడ్డి ఎస్సీ సెల్ మండల నాయకుడు పగిడి తామస్ హరిబాబు మార్క్ సింగరయ్య బూత్ కన్వీనర్ వైసీపీ నాయకులు ఓసూరి ప్రభాకర్ వెంకటయ్య ఇజ్రాయిల్ శేఖర్ కుమార్ తప్పట నాగయ్య పంచా యతీ వైసిపి నాయకులు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

## నాణ్యమైన స్టడీ మెటీరియల్‌తో దూరవిద్య

### సంచాలకులు ప్రొఫెసర్ కె కృష్ణారెడ్డి



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్: అత్యంత నాణ్యమైన సిలబస్ తో యోగి వేమన విశ్వవిద్యాలయం దూరవిద్య అందిస్తోందని స్టడీ మెటీరియల్ తో సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ సంచాలకులు ప్రొఫెసర్ కె కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన తన ఛాంబర్ లో బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్లు, సభ్యులతో సమావేశ మయ్యారు. స్టడీ మెటీరియల్ రూపకల్పన త్వరితగతిన జరగాలని సభ్యులకు సూచించారు. అనం తరం ఆచార్య కృష్ణారెడ్డి మాట్లాడు తూ వైవియు దూరవిద్య కు సంబంధించి మొదటి సెమిస్టర్ స్టడీ మెటీరియల్ 48 టెక్స్ట్ బుక్స్ రూపకల్పన జరిగిందని తెలిపారు. ప్రామాణికత గల ఐ ఎస్ బి ఎన్ నంబర్ తొ స్టడీ మెటీరియల్ వచ్చిందన్నారు. రెండు , మూడు, నాలుగు సెమిస్టర్ల స్టడీ మెటీరియల్ తయారీ గురించి చర్చించారు. త్వరితగతిన మెటీరియల్ అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రెగ్యులర్, ఆన్లైన్, దూరవిద్య కోర్సుల్లో సమానమేనన్నారు. ప్రభుత్వం కూడా మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. రెగ్యులర్ కోర్సుల తీరులోనే మిగిలిన వాటికి సెమిస్టర్ విధానం అమలవుతుందన్నారు. జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం విద్యార్థి కేంద్రీకృతంగా విద్య వచ్చిందన్నారు. ప్రతి విద్యార్థి డిగ్రీ పీజీ రెగ్యులర్ కోర్సులతో పాటు దూరవిద్య కోర్సులను ఓకే అకడమిక్ ఇయర్లో చదువుకోవచ్చన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో రెండిటికీ సమాన విలువ ఉంటుందని స్పష్టం చేశారు. వైవి యు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్ రఘునాథ్ రెడ్డి, దూరవిద్య సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీధర్ బాబు, హ్యూమానిటీస్ డీన్ ఆచార్య తప్పెట రాంప్రసాద్ రెడ్డి, సీనియర్ ప్రొఫెసర్లు ఆచార్య పి పద్మ, ఆచార్య కంకణాల గంగయ్య, ఆచార్య ఎన్ ఈశ్వర రెడ్డి, రమాదేవి, అనిత, వినోదిని, మెర్సీ విజేత , సహా ఆచార్యులు పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శిగాఎద్దుల శంకర్‌ను నియ మించినందుకు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీనివా సరెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చెన్నం శెట్టి మురళి కృష్ణ మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, అం దురి రామ్ ప్రసాద్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బండి బాబు, ధన్యవాదాలు తెలుపుకుంటూ రాబోయే ఎన్నికల్లో టిడిపి గెలుపుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## జగనన్న పాలనే మళ్లీ వస్తుంది

### ప్రచారంలో రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి



రాజుపాళెం,మేజర్ న్యూస్: ప్రజల సంక్షేమం అభివృద్ధిని ఆకాంక్షించే జగనన్న పాలన మళ్లీ ప్రజలు అందుకుంటారని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే సోదరుడు రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు బుధవారం సాయంత్రం అర్కటవేముల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి ఆయన తనయుడు రాఘవేంద్ర రెడ్డిలకు ఆ గ్రామ మండల వైసిపి నాయకుడు సిద్ధి రమణారెడ్డి ఘన స్వాగతం పలికారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కడప ఎంపీ అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డి లను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలన్నారు ప్రజలు కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పైనే ఆధార అభిమానులు ఉన్నాయన్నారుఈ ప్రచార కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ రాజారాంరెడ్డి ఉప ఎంపీపీ నారాయణరెడ్డి మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి ఎంపీటీసీ సభ్యుడు శివ నాగిరెడ్డి సుబ్బరాయుడు సచివాలయ కన్వీనర్ వెలవలి శేఖర్ రెడ్డి శ్రీనివాసులు మధుసూదన్ రెడ్డి జగదీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ రహిత పులివెందులకు ప్రతి ఒక్కరూ సహకరించండి

### మున్సిపల్ కమిషనర్ జి.రమణారెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల పురపాలక సంఘ పరిధిలో ఉన్న అన్ని రకాల వ్యాపార సంస్థల యజమానులకు మరియు ప్రజలకు పట్టణంలో 120 మైక్రాన్ లోపల ఉన్న అన్ని రకమైన ప్లాస్టిక్ కవర్లను మరియు సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు నిషేదించడమైనదని పులివెందుల మున్సిపల్ కమిషనర్ జి.రమణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో ఉన్న వ్యాపార సంస్థల యజమానులు ప్లాస్టిక్ బదులు వాటి స్థానంలో గుడ్డ సంచులు, జనపనార సంచులను గాని మరియు ఇతర బయోడిగ్రేడబుల్ వంటివి వాడవలెనని తెలియజేశారు. ఎవరైనా వ్యాపారస్తులు ప్లాస్టిక్ వాడినట్లయితే వారికి 5000 నుండి 20 వేల వరకు జరిమానా విధించబడునని మరియు వినియోగదారుడు కూడా వాడినట్లయితే 500 జరిమానా విధించబడునని తెలిపారు. అలాగే పట్టణంలో ఉన్న అన్ని టిఫిన్స్ సెంటర్లు ప్రధాన హోటల్స్ లో ఇడ్లీ తయారు చేయుటకు గుడ్డను మాత్రమే వాడవలనని మరియు పట్టణ ప్రజలకు నాణ్యమైన పదార్థాలు అందించవలనని ప్లాస్టిక్ వాడకం తగ్గించవలనని వాటి స్థానములో అరటి ఆకులు గాని విస్తరాకులు గాని వాడవలెనని తెలిపారు. వివిధ రకాల రసాయనాలు కలిగిన పదార్థములను ఎక్కడ కూడా విక్రయించరాదని మరియు మీ హోటల్ నుండి వచ్చే చెత్తను రోడ్లపై పడవేయకుండా తడి పొడి చెత్తలుగా విభజించి మున్సిపల్ వాహనంకు అందించి పట్టణ పరిశుభ్రతకు తోడ్పడి ప్లాస్టిక్ నిర్మూలనలో ప్రజలు తమ వంతు సహకారాన్ని అందించి ప్లాస్టిక్ రహిత పులివెందుల మరియు స్వచ్ఛ పులివెందుల ఏర్పాటు చేసుకొనుటకు సహకరించవలెనని ఆయన కోరారు.

## భార్యపై కత్తితో దాడిచేసిన భర్త

మదనపల్లె మేజర్ న్యూస్ :యువకుడితో రూంలో ఉన్న భార్యను స్థానిక మహిళలు భర్తకు పట్టించడంతో, ఆగ్రహించిన భర్త ఆమె ప్రియున్ని వదిలేసి భార్యపై కత్తితో దాడి చేశాడు.మదనపల్లెలో తీవ్రకళకళం రేపిన ఈ సంఘటన బుధవారం మధ్యాహ్నం మదనపల్లె బెంగుళూరు రోడ్డులోని నక్కలదిన్నె తండాలో జరిగింది. స్థానికులు, ఆస్పత్రి ఔట్ పోస్ట్ పోలీసుల కథనం మేరకు .. నెల్లూరు జిల్లా, ఆత్మకూరుకు చెందిన పి. మధు భార్య శిరీషతో బ్రతుకు దెరవుకోసంఏడేళ్ల క్రితం వచ్చి స్థానిక నక్కలదిన్నె తండాలో స్థిరపడ్డాడు. చిప్పిలికి చెందిన మేస్త్రి నాగరాజ వద్ద భవన నిర్మాణం పనులకు మధు వెళ్ళేవాడు. ఈ క్రమంలో మేస్త్రి నాగరాజు కొడుకు రము భవన కార్మికుడు మధు భార్య శిరీషతో వివాహేతర సంబంధం కుదుర్చుకున్నాడు. ఈ క్రమంలో రఘు, శిరీష ఇద్దరు తలుపులు గడియ పెట్టుకుని ఇంట్లో ఉండడంతో స్థానిక మహిళలు గుర్తించారు. వెంటనే శిరీష భర్తకు సమాచారం అందించి గడియ పెట్టి ఇంట్లోనే ఇద్దర్ని బందించారు. భవన నిర్మాణం పనుల నుంచి ఇంటికి చేరుకున్న శిరీష భర్త మధుకు అక్కడి మహిళలు రఘును పట్టించారు. భార్యభాగోతం కళ్లారా చుసిన భర్త మధు ఇంట్లో ఉన్న చూర కత్తితో భార్య పై దాడి చేశాడు. ఈ దాడిలో ఆమెకు తొడలో గాయమైంది. 108 సిబ్బంది గాయపడ్డ మహిళను జిల్లా ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

## సెలవుల్లో కూడా పని చేస్తున్న అంగన్వాడీలు

### జిల్లా గౌరవ అధ్యక్షులు బి మనోహర్



కడప సిటి మేజర్న్యూస్ అత్యంత వేసవికాలంలో అంగన్ వాడి టీచర్స్ కు 15 రోజులు హెల్పర్స్ కు 15 రోజులు సెలవులు ఇవ్వడం జరుగుతుందని కాని నగరంలో టీచర్స్ కు ఒకటి తేది నుంచి 15 వ తేది వరకు సెలవులు ప్రకటించారు. కడపలో మాత్రం పేరుకే సెలవులు ఇచ్చారు బరువులు, తూకాలు, రికార్డులు ఎఫ్ఆర్ ఎస్ , సమావేశాల పేరు మీద పనిచేయిం చుకుంటు ఒత్తిడికి గురి చేస్తూ, సెలవులు ఇచ్చిన ఇవ్వనట్లేనని అంగన్వాడి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బి మనోహర్ సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి పి వెంకటసుబ్బయ్య ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.అలాగే సమావేశాలు పెట్టి వర్కర్లతో పని చేయించుకుంటున్న పరిస్థితి కడప అర్బన్ ప్రాజెక్టులో ఉందని తెలిపారు. ఈ సమావేశంలో, ఎఫ్ ఆర్ ఎస్, ఇతర పనుల పేరు మీద సెలువుల ప్రారంభం నుంచి పని చేయించుకుంటున్నారని తెలిపారు. జిల్లా అంతా ఒకరకంగా కడప అర్బన్ లో ఒక రకంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐసీడీఎస్ లో జిల్లా అంతా ఒకే రకంగా ఉండాల్సినటువంటి అవసరం ఉంది. కానీ జిల్లా అధికారులను ధిక్కరించి, కడప అర్బన్ సిడిపిఓ, కొంత మంది సూపర్వైజర్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సెలవులు అయినా పనిచేయా ల్సిందే నని అధికారులు హుకుం జారీ చేస్తున్నారని తెలిపారు ,ఇది సరైనది కాదని తెలిపారు .కనుక అంగన్వాడీలకి ఇచ్చినటు వంటి సెలవులు వెంటనే అమలు చేసే విధంగా జిల్లా అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. ఎన్నికలు తప్ప, మిగతా పని చేయించుకున్న అంగన్వాడిలకు అదనంగా సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా అదనంగా పనిచేయుంచుకుంటు న్నటువంటి అర్బన్ అధికారుల పైన చర్యలు తీసుకోవాలని కోరారు

## ప్రధాని సభకు తరలిన జేసీఆర్ అనుచర వర్గం



ములకలచెరువు,మేజర్ న్యూస్,మే 8: తంబళ్లపల్లె నియోజక వర్గంలోని ఆరు మండలాల నుండి కలికిరి ప్రధాని మోదీ సభకు వేలాదిగా ఎన్డీఏ ఉమ్మడి టిడిపి అభ్యర్థి దాసరిపల్లి జయ చంద్రారెడ్డి జన సందోహం తరలి వెళ్ళడా నికి పోటెత్తారు. బుధవారం జయచంద్రారెడ్డి సారథ్యంలో వందలాది వాహనాలలో తంబళ్లపల్లె, ములకలచెరువు, బి.కొత్తకోట, పెద్దతిప్ప సముద్రం, పెద్దమండ్యం, కురబలకోట మండలాల నుండి పెద్ద ఎత్తున తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు, మహిళలు, పెద్ద సంఖ్యలో తరలి వెళ్లడానికి స్వచ్ఛందంగా రావడం విశేషం. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వాలు వర్ధిల్లాలి నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా జయచంద్రారెడ్డి మాట్లాడుతూ రాజంపేట పార్లమెంటు పరిధి లోని ఏడు నియోజకవర్గాలలో ఎన్డీఏ అసెంబ్లీ అభ్యర్థులు క్లీన్ స్వీప్ తో పాటు రాజంపేట పార్లమెంట్ బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఘన విజ యం తప్పదని హర్షద్వానాల మధ్య ప్రకటించారు. కలికిరిలో జరిగే ప్రధాని మోదీ, నారా లోకేష్, జనసేన నాయకులు నాగేంద్రబాబు ఆధ్వర్యంలో జరిగే ఎన్ డి ఏ బహిరంగ సభ సూపర్ సక్సెస్ కావడం ఖాయమని వైకాపా నాయకులు ఘోర పరాజయం తప్పదని ధీమాగా చెప్పారు. తంబళ్లపల్లె నియోజక వర్గం జనసేన ఇన్చార్జి పోతుల సాయినాథ్ అనుచర వర్గం, బహిరంగ సభకు తరలివస్తున్న ఎన్ డి ఏ పార్టీల నాయకులు, తరలివెళ్లారు.

## అవినాష్ రెడ్డిని చిత్తుగా ఓడించండి

### కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వైయస్ షర్మిల



పెండ్లిమర్రి మేజర్న్యూస్ : రాబోయే ఎన్నికలలో హంతకుడు అయిన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని చిత్తుగా ఓడించాలని ఏపీసీసీ చీఫ్ కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వైయస్ షర్మిల ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం వెల్లటూరులో ఆమె రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా చిన్నాన్న వైయస్ వివేకానంద రెడ్డిని దారుణంగా హత్య చేసి దర్జాగా తిరుగుతున్న అవినాష్ రెడ్డికి మా అన్న అయిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి అండగా నిలవడం దారుణమన్నారు. వైయస్ జగన్ పాలన అంతా అవినీతిమయమని ఆమె ఆరోపించారు. ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా పూర్తి చేయకుండా రైతుల కు అన్యాయం చేశారని ఆమె వాపోయారు. తన మేనమామ కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి భూములు కబ్జా చేయడంలో ఆరి తేరాడన్నారు. గాలేరు నగరి కాలువను అటకెక్కించారని తెలిపారు. రాబోయే ఎన్నికలలో నేరగాళ్లను ఓడించి న్యాయాన్ని గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. హస్తం గుర్తుపై ఓటు వేసి తనను ఎంపీగా గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని తెలియజేశారు. అనంతరం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి చంద్ర మాట్లాడుతూ అన్ని అనుమతులు ఉన్నా కడప బెంగళూరు రైలు మార్గాన్ని అర్ధాంతరంగా ఆపేశారని ధ్వజమెత్తారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.

## ప్రజల సమస్యల పై నిరంతరం పాటుపడుతున్న ప్రజానాయకుడు డాన్స్ రెడ్డప్ప



మదనపల్లి, మేజర్ న్యూస్ : మదనపల్లి కేంద్రం లో ప్రజల సమస్యలను తెలుసు కొని వారికి ఎంతో మేలు చేస్తూ ముందుకు వెళుతున్న నాయకుడు డాన్స్ రెడ్డప్ప. గడచిన కరోనా సమయంలో మదనపల్లి ఒకటో వార్డులో ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో విషయం తెలిసిన వెంటనే ముందుండి ఒకటో వార్డు వాసులకి తన సొంత నిధులతో తన వంతు సహాయంగా పేదవారికి రేషన్ మరియు తర్కారి వంటివి అందజేశాడు.అలాగే మదనపల్లి బికే పల్లి లో సమీపంలో గల నల్లగుట్ట వద్ద ప్రజా ఆక్రమణకు గురవుతున్న ఇంటి స్థలాలపై రెవెన్యూ అధికారుల తో సైతం ఎదిరించి భూ ఆక్రమణ జరగకుండా అడ్డుపడ్డాడు.కష్టం అని పెద ప్రజలు రైతులు ఇంటి దగ్గరికి వెళితే తనవంతు సాయం చేసే మానవతా దృక్పథం ఉన్న నాయకుడిగా పేరును సంపాదించుకున్నాడు. చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా మదనపల్లి చైతన్య అనాథ బాలల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. బీధా, సాధారణ ప్రజలకు అందుబాటులో ఉంటూ తన దృష్టికి వచ్చిన సమస్యను సంబంధిత అధికారుతో మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం చేస్తున్నాడు. మదనపల్లె నియోజకవర్గంలో వడ్డెర్లకు అన్యాయం జరిగిందని ఏ ఒక్క సమస్య తన దృష్టికి తన వంతు సహాయంగా వారికి సహాయం చేసే వ్యక్తిగా పేరు సంపాదించుకున్నాడు. ఒకటవ వార్డులో ప్రజలకు ఏ కష్టం వచ్చినా డాన్స్ రెడ్డప్ప దగ్గరికి వెళితే మా సమస్య తీరుతుంది అన్న ఒక గట్టి నమ్మకాన్ని ప్రజలలో ఏర్పరచు కున్నాడు అన్నది అతిశయోక్తి కాదు. కరోనా కష్ట కాలం లో తనని నమ్ముకున్న వారికి తన వంతు సాయం చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఒకటవ వార్డులో లో ఏ ఒక్క మనుషి అయిన డాన్స్ రెడ్డప్ప పై దినదినము ప్రేమను పెంచుకొనే స్థానానికి ఎదిగాడు అంటే ఆశ్చర్య పోనక్కర్లేదు. ఒకటవ వార్డు లో మారుమూల ప్రాంతాల్లో కూడా చాలా సమస్యలను పరిష్కరించి వైనం డాన్స్ రెడ్డప్పది. మదనపల్లి ఒకటో వార్డులో ప్రజల యొక్క నాడీ డాన్స్ రెడ్డప్ప అన్న స్థానాన్ని ఆయన దక్కించు కున్నాడు. అంటే అతిశయోక్తి కాదేమో అనిపిస్తుంది.

సూర్య
09 గురువారం, మే 2024

## జగనన్న పాలనే మళ్లీ వస్తుంది

### ప్రచారంలో రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి



రాజుపాళెం,మేజర్ న్యూస్: ప్రజల సంక్షేమం అభివృద్ధిని ఆకాంక్షించే జగనన్న పాలన మళ్లీ ప్రజలు అందుకుంటారని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే సోదరుడు రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు బుధవారం సాయంత్రం అర్కటవేముల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి ఆయన తనయుడు రాఘవేంద్ర రెడ్డిలకు ఆ గ్రామ మండల వైసిపి నాయకుడు సిద్ధి రమణారెడ్డి ఘన స్వాగతం పలికారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కడప ఎంపీ అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డి లను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలన్నారు ప్రజలు కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పైనే ఆధార అభిమానులు ఉన్నాయన్నారుఈ ప్రచార కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ రాజారాంరెడ్డి ఉప ఎంపీపీ నారాయణరెడ్డి మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి ఎంపీటీసీ సభ్యుడు శివ నాగిరెడ్డి సుబ్బరాయుడు సచివాలయ కన్వీనర్ వెలవలి శేఖర్ రెడ్డి శ్రీనివాసులు మధుసూదన్ రెడ్డి జగదీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ రహిత పులివెందులకు ప్రతి ఒక్కరూ సహకరించండి

### మున్సిపల్ కమిషనర్ జి.రమణారెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల పురపాలక సంఘ పరిధిలో ఉన్న అన్ని రకాల వ్యాపార సంస్థల యజమానులకు మరియు ప్రజలకు పట్టణంలో 120 మైక్రాన్ లోపల ఉన్న అన్ని రకమైన ప్లాస్టిక్ కవర్లను మరియు సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు నిషేదించడమైనదని పులివెందుల మున్సిపల్ కమిషనర్ జి.రమణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో ఉన్న వ్యాపార సంస్థల యజమానులు ప్లాస్టిక్ బదులు వాటి స్థానంలో గుడ్డ సంచులు, జనపనార సంచులను గాని మరియు ఇతర బయోడిగ్రేడబుల్ వంటివి వాడవలెనని తెలియజేశారు. ఎవరైనా వ్యాపారస్తులు ప్లాస్టిక్ వాడినట్లయితే వారికి 5000 నుండి 20 వేల వరకు జరిమానా విధించబడునని మరియు వినియోగదారుడు కూడా వాడినట్లయితే 500 జరిమానా విధించబడునని తెలిపారు. అలాగే పట్టణంలో ఉన్న అన్ని టిఫిన్స్ సెంటర్లు ప్రధాన హెూటల్స్ లో ఇడ్లీ తయారు చేయుటకు గుడ్డను మాత్రమే వాడవలనని మరియు పట్టణ ప్రజలకు నాణ్యమైన పదార్థాలు అందించవలనని ప్లాస్టిక్ వాడకం తగ్గించవలనని వాటి స్థానములో అరటి ఆకులు గాని విస్తరాకులు గాని వాడవలెనని తెలిపారు. వివిధ రకాల రసాయనాలు కలిగిన పదార్థములను ఎక్కడ కూడా విక్రయించరాదని మరియు మీ హెూటల్ నుండి వచ్చే చెత్తను రోడ్లపై పడవేయకుండా తడి పొడి చెత్తలుగా విభజించి మున్సిపల్ వాహనంకు అందించి పట్టణ పరిశుభ్రతకు తోడ్పడి ప్లాస్టిక్ నిర్మూలనలో ప్రజలు తమ వంతు సహకారాన్ని అందించి ప్లాస్టిక్ రహిత పులివెందుల మరియు స్వచ్ఛ పులివెందుల ఏర్పాటు చేసుకొనుటకు సహకరించవలెనని ఆయన కోరారు.

## భార్యపై కత్తితో దాడిచేసిన భర్త

మదనపల్లె మేజర్ న్యూస్ :యువకుడితో రూంలో ఉన్న భార్యను స్థానిక మహిళలు భర్తకు పట్టించడంతో, ఆగ్రహించిన భర్త ఆమె ప్రియున్ని వదిలేసి భార్యపై కత్తితో దాడి చేశాడు. మదనపల్లెలో తీవ్రకలకలం రేపిన ఈ సంఘటన బుధవారం మధ్యాహ్నం మదనపల్లె బెంగుళూరు రోడ్డులోని నక్కలదిన్నె తండాలో జరిగింది. స్థానికులు, ఆస్పత్రి ఔట్ పోస్ట్ పోలీసుల కథనం మేరకు .. నెల్లూరు జిల్లా, ఆత్మకూరుకు చెందిన పి. మధు భార్య శిరీషతో బ్రతుకు దెరవుకోసంఏడేళ్ల క్రితం వచ్చి స్థానిక నక్కలదిన్నె తండాలో స్థిరపడ్డాడు. చిప్పిలికి చెందిన మేస్త్రి నాగరాజ వద్ద భవన నిర్మాణం పనులకు మధు వెళ్ళేవాడు. ఈ క్రమంలో మేస్త్రి నాగరాజు కొడుకు రము భవన కార్మికుడు మధు భార్య శిరీషతో వివాహేతర సంబంధం కుదుర్చుకున్నాడు. ఈ క్రమంలో రఘు, శిరీష ఇద్దరు తలుపులు గడియ పెట్టుకుని ఇంట్లో ఉండడంతో స్థానిక మహిళలు గుర్తించారు. వెంటనే శిరీష భర్తకు సమాచారం అందించి గడియ పెట్టి ఇంట్లోనే ఇద్దర్ని బందించారు. భవన నిర్మాణం పనుల నుంచి ఇంటికి చేరుకున్న శిరీష భర్త మధుకు అక్కడి మహిళలు రఘును పట్టించారు. భార్యభాగోతం కళ్లారా చుసిన భర్త మధు ఇంట్లో ఉన్న చూర కత్తితో భార్య పై దాడి చేశాడు. ఈ దాడిలో ఆమెకు తొడలో గాయమైంది. 108 సిబ్బంది గాయపడ్డ మహిళను జిల్లా ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

## సెలవుల్లో కూడా పని చేస్తున్న అంగన్వాడీలు

### జిల్లా గౌరవ అధ్యక్షులు బి మనోహర్



కడప సిటి మేజర్న్యూస్ అత్యంత వేసవికాలంలో అంగన్ వాడి టీచర్స్ కు 15 రోజులు హెల్పర్స్ కు 15 రోజులు సెలవులు ఇవ్వడం జరుగుతుందని కాని నగరంలో టీచర్స్ కు ఒకటి తేది నుంచి 15 వ తేది వరకు సెలవులు ప్రకటించారు. కడపలో మాత్రం పేరుకే సెలవులు ఇచ్చారు బరువులు, తూకాలు, రికార్డులు ఎఫ్ఆర్ ఎస్ , సమావేశాల పేరు మీద పనిచేయిం చుకుంటు ఒత్తిడికి గురి చేస్తూ, సెలవులు ఇచ్చిన ఇవ్వనట్లేనని అంగన్వాడి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బి మనోహర్ సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి పి వెంకటసుబ్బయ్య ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అలాగే సమావేశాలు పెట్టి వర్కర్లతో పని చేయించుకుంటున్న పరిస్థితి కడప అర్బన్ ప్రాజెక్టులో ఉందని తెలిపారు. ఈ సమావేశంలో, ఎఫ్ ఆర్ ఎస్, ఇతర పనుల పేరు మీద సెలువుల ప్రారంభం నుంచి పని చేయించుకుంటున్నారని తెలిపారు. జిల్లా అంతా ఒకరకంగా కడప అర్బన్ లో ఒక రకంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐసీడీఎస్ లో జిల్లా అంతా ఒకే రకంగా ఉండాల్సినటువంటి అవసరం ఉంది. కానీ జిల్లా అధికారులను ధిక్కరించి, కడప అర్బన్ సిడిపిఓ, కొంత మంది సూపర్వైజర్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సెలవులు అయినా పనిచేయా ల్సిందే నని అధికారులు హుకుం జారీ చేస్తున్నారని తెలిపారు ,ఇది సరైనది కాదని తెలిపారు .కనుక అంగన్వాడీలకి ఇచ్చినటు వంటి సెలవులు వెంటనే అమలు చేసే విధంగా జిల్లా అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. ఎన్నికలు తప్ప, మిగతా పని చేయించుకున్న అంగన్వాడిలకు అదనంగా సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా అదనంగా పనిచేయుంచుకుంటు న్నటువంటి అర్బన్ అధికారుల పైన చర్యలు తీసుకోవాలని కోరారు

## ప్రధాని సభకు తరలిన జేసిఆర్ అనుచర వర్గం



ములకలచెరువు,మేజర్ న్యూస్,మే 8: తంబళ్లపల్లె నియోజక వర్గంలోని ఆరు మండలాల నుండి కలికిరి ప్రధాని మోదీ సభకు వేలాదిగా ఎన్డీఏ ఉమ్మడి టిడిపి అభ్యర్థి దాసరిపల్లి జయ చంద్రారెడ్డి జన సందోహం తరలి వెళ్ళడా నికి పోటెత్తారు. బుధవారం జయచంద్రారెడ్డి సారథ్యంలో వందలాది వాహనాలలో తంబళ్లపల్లె, ములకలచెరువు, బి.కొత్తకోట, పెద్దతిప్ప సముద్రం, పెద్దమండ్యం, కురబలకోట మండలాల నుండి పెద్ద ఎత్తున తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు, మహిళలు, పెద్ద సంఖ్యలో తరలి వెళ్లడానికి స్వచ్ఛందంగా రావడం విశేషం. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వాలు వర్ధిల్లాలి నినాదాలతో హెూరెత్తించారు. ఈ సందర్భంగా జయచంద్రారెడ్డి మాట్లాడుతూ రాజంపేట పార్లమెంటు పరిధి లోని ఏడు నియోజకవర్గాలలో ఎన్డీఏ అసెంబ్లీ అభ్యర్థులు క్లీన్ స్వీప్ తో పాటు రాజంపేట పార్లమెంట్ బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఘన విజ యం తప్పదని హర్షద్వానాల మధ్య ప్రకటించారు. కలికిరిలో జరిగే ప్రధాని మోదీ, నారా లోకేష్, జనసేన నాయకులు నాగేంద్రబాబు ఆధ్వర్యంలో జరిగే ఎన్ డి ఏ బహిరంగ సభ సూపర్ సక్సెస్ కావడం ఖాయమని వైకాపా నాయకులు ఘోర పరాజయం తప్పదని ధీమాగా చెప్పారు. తంబళ్లపల్లె నియోజక వర్గం జనసేన ఇన్చార్జి పోతుల సాయినాథ్ అనుచర వర్గం, బహిరంగ సభకు తరలివస్తున్న ఎన్ డి ఏ పార్టీల నాయకులు, తరలివెళ్లారు.

## అవినాష్ రెడ్డిని చిత్తుగా ఓడించండి

### కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వైయస్ షర్మిల



పెండ్లిమర్రి మేజర్న్యూస్ : రాబోయే ఎన్నికలలో హంతకుడు అయిన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని చిత్తుగా ఓడించాలని ఏపీసీసీ చీఫ్ కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వైయస్ షర్మిల ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం వెల్లటూరులో ఆమె రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా చిన్నాన్న వైయస్ వివేకానంద రెడ్డిని దారుణంగా హత్య చేసి దర్జాగా తిరుగుతున్న అవినాష్ రెడ్డికి మా అన్న అయిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి అండగా నిలవడం దారుణమన్నారు. వైయస్ జగన్ పాలన అంతా అవినీతిమయమని ఆమె ఆరోపించారు. ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా పూర్తి చేయకుండా రైతుల కు అన్యాయం చేశారని ఆమె వాపోయారు. తన మేనమామ కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి భూములు కబ్జా చేయడంలో ఆరి తేరాడన్నారు. గాలేరు నగరి కాలువను అటకెక్కించారని తెలిపారు. రాబోయే ఎన్నికలలో నేరగాళ్లను ఓడించి న్యాయాన్ని గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. హస్తం గుర్తుపై ఓటు వేసి తనను ఎంపీగా గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని తెలియజేశారు. అనంతరం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి చంద్ర మాట్లాడుతూ అన్ని అనుమతులు ఉన్నా కడప బెంగళూరు రైలు మార్గాన్ని అర్ధాంతరంగా ఆపేశారని ధ్వజమెత్తారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.

## ప్రజల సమస్యల పై నిరంతరం పాటుపడుతున్న ప్రజానాయకుడు డాన్స్ రెడ్డప్ప



మదనపల్లి, మేజర్ న్యూస్ : మదనపల్లి కేంద్రం లో ప్రజల సమస్యలను తెలుసు కొని వారికి ఎంతో మేలు చేస్తూ ముందుకు వెళుతున్న నాయకుడు డాన్స్ రెడ్డప్ప. గడచిన కరోనా సమయంలో మదనపల్లి ఒకటో వార్డులో ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో విషయం తెలిసిన వెంటనే ముందుండి ఒకటో వార్డు వాసులకి తన సొంత నిధులతో తన వంతు సహాయంగా పేదవారికి రేషన్ మరియు తర్కారి వంటివి అందజేశాడు. అలాగే మదనపల్లి బికే పల్లి లో సమీపంలో గల నల్లగుట్ట వద్ద ప్రజా ఆక్రమణకు గురవుతున్న ఇంటి స్థలాలపై రెవెన్యూ అధికారుల తో సైతం ఎదిరించి భూ ఆక్రమణ జరగకుండా అడ్డుపడ్డాడు. కష్టం అని పెద ప్రజలు రైతులు ఇంటి దగ్గరికి వెళితే తనవంతు సాయం చేసే మానవతా దృక్పథం ఉన్న నాయకుడిగా పేరును సంపాదించుకున్నాడు. చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా మదనపల్లి చైతన్య అనాథ బాలల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. బీధా, సాధారణ ప్రజలకు అందుబాటులో ఉంటూ తన దృష్టికి వచ్చిన సమస్యను సంబంధిత అధికారుతో మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం చేస్తున్నాడు. మదనపల్లె నియోజకవర్గంలో వడ్డెర్లకు అన్యాయం జరిగిందని ఏ ఒక్క సమస్య తన దృష్టికి తన వంతు సహాయంగా వారికి సహాయం చేసే వ్యక్తిగా పేరు సంపాదించుకున్నాడు. ఒకటవ వార్డులో ప్రజలకు ఏ కష్టం వచ్చినా డాన్స్ రెడ్డప్ప దగ్గరికి వెళితే మా సమస్య తీరుతుంది అన్న ఒక గట్టి నమ్మకాన్ని ప్రజలలో ఏర్పరచు కున్నాడు అన్నది అతిశయోక్తి కాదు. కరోనా కష్ట కాలం లో తనని నమ్ముకున్న వారికి తన వంతు సాయం చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఒకటవ వార్డులో లో ఏ ఒక్క మనుషి అయిన డాన్స్ రెడ్డప్ప పై దినదినము ప్రేమను పెంచుకొనే స్థానానికి ఎదిగాడు అంటే ఆశ్చర్య పోనక్కర్లేదు. ఒకటవ వార్డు లో మారుమూల ప్రాంతాల్లో కూడా చాలా సమస్యలను పరిష్కరించి వైనం డాన్స్ రెడ్డప్పది. మదనపల్లి ఒకటో వార్డులో ప్రజల యొక్క నాడీ డాన్స్ రెడ్డప్ప అన్న స్థానాన్ని ఆయన దక్కించు కున్నాడు. అంటే అతిశయోక్తి కాదేమో అనిపిస్తుంది.